# 8

# ప్రేమించట మరియు జీవించుట

## (1 థెస్సలొనీకయులకు 4:9-12)

క్రైస్తవులు అభివృద్ధిచెందుటకు ఎల్లప్పుడు అవకాశమును కలిగియుండిరి. యితర క్రొత్త నిబంధ పత్రికలవలే 1 థెస్సలొనీకయులకు పత్రిక కూడ యోగ్యమైన ప్రవర్తనయందు అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. దుర్నీతిని తొలగించి, విశ్వాసము కొరకు పోరాడవలసినదిగా విశ్వాసపూరితమైన మరియు ప్రేమగల నూతన క్రైస్తవులకు ఈ పత్రిక సూచనలతో పంపబడినది. అంతేకాక వారు రెండు అనుకూలమైన గుణములను అభివృద్ధి చేసుకొనుటకు ప్రోత్సహించబడ్డారు: అత్యాసక్తిగా ప్రేమించుట మరియు సమాధానకరమైన జీవితము అనిన ఈ లక్షణాలు చుట్టూ ఉన్న క్రైస్తవుల పైన మరియు సంఘమునకు వెలుపల ఉన్నవారిపైన మంచి ప్రభావమను చూపింది. దేవుని దృష్టిలో యోగ్యమైన ప్రవర్తనను కలిగియుండుట వారి చుట్టూ ఉన్నవారిపై ఉపయోగకరమైన మరియు అనుకూలమైన ప్రభావమును కలిగియుంటానికి మేలైన విధానముగా ఉండును. సువార్తయనేది వారి జీవితములలో ప్రదర్శించబడును.

ప్రేమించుట మరియు దేవుని మార్గములో జీవించుటయనేది క్రైస్తవ వృద్ధిలో భాగముగా మనము వృద్ధిచేసుకొనే స్వాభావికమైన గుణముగా ఉండవలెను. క్రైస్తవ పరిపూర్ణతయనేది మనము మన చుట్టూ ఉన్నవారితో ఎలాంటి సంబంధము కలిగియున్నాము మరిము మనము మన దైనందిక జీవితములో ఎలాగు వ్యవహరిస్తున్నాము అనువానితో కూడియున్నది.

### ప్రేమయుందు అభివృద్ధినొందుడి (4:9, 10)

మీరు ప్రేమయందు అభివృద్ధినొందుచున్నారా? ఈ ప్రశ్న కాస్త కలవరపాటును కలిగించవచ్చు. కొన్నిసార్లు మనము కలవరపడుతుంటాము ఎందుకనగా, మనము ప్రేమించుటయందు పరిపూర్ణులమగుటకు ప్రయత్నించుట లేదు. ప్రేమించుట అనేది మన స్వభావముకాదు గనుక అలా అడగినప్పుడు మనం కలవరపడుతాం. మనము ప్రజలను ప్రేమిస్తున్నామని నమ్ముతాము గనుక అలా అడిగినప్పుడు తారుమారవుతాము.

అపొస్తలులు సువార్తను ప్రకటించుటకు థెస్సలొనీకకు వచ్చియున్నారు (2:2), మరియు మార్పు చెందిన ఈ ప్రజల సువార్తను దేవుని యొద్దనుండి వచ్చిన సందేశముగా అంగీకరించిరి (2:13). వారి బోధలో దేవుని ప్రేమ సందేశము ఉందనుటలో సందేహము లేదు (1:4). ఈ సువార్తికులు థెస్సలొనీకయుల యెడల తమ క్రియలయందు కూడ ఈ ప్రేమను ప్రదర్శించిరి (2:7, 8). ఈ నూతన క్రైస్తవులు సంచారము చేస్తున్న ప్రయాణికులనుండి వినిన, బోధించబడిన, మరియు అనుభవించబడిన ప్రేమను అనుకరించిరి (3:6). వారికి ప్రేమను గూర్చి చెప్పవలసిన అవసరం లేదు, ఎందుకనగా వారు అప్పటికే దానిని గూర్చి విన్నారు, అనుభవించారు మరియు ఆ ఆజ్ఞను అనుసరించారు.

యేసుచే ముందుగా సూచినబడిన ఈ ప్రక్రియ దేవుని ప్రజల మధ్య సువార్త ఉందని రుజువుపరచుటకు ఆయన యిలా అన్నాడు, “మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త

ఆజ్ఞ యిచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను" (యోహాను 13:34, 35) బాల్య దశలో ఉన్న సంఘమునకు ఈ పత్రికలో, వారి జీవితాలలో ఈ ప్రక్రియ జరుగునట్టు మరియు విస్తరించునట్టు దేవుడు ఉద్దేశించాడని పౌలు చెప్పాడు. ఈ విధానమును గూర్చిన దేవుని యొక్క సంకల్పము తమ జీవితములలో విస్తరించును మరియు కొనసాగునని చెప్పాడు.

బెరయా మరియు ఫిలిప్పీవంటి యిరుగుపొరుగు సంఘముల యెడల మరియు ఆ సంఘములోని వారియెడల వారు చూపుచున్న ప్రేమను బట్టి ఈ నూతన క్రైస్తవులు మెచ్చుకొనబడ్డారు. వారు ప్రేమించుటయనే మంచి పనిని చేస్తున్నారు. పత్రిక ప్రారంభములో ప్రోత్సహించబడినట్లే వారు ప్రేమయందు వృద్ధిచెందుటకు ప్రోత్సహించబడిరి (3:12). ఈ పత్రికను స్వీకరించువారు ప్రేమ కలిగియుండనందుకు విమర్శించబడలేదు. వారు అప్పటికే ఒక గొప్ప మంచి పనిని చేస్తున్నారు; కానీ వారి శక్తి సామర్థ్యాలు చాలా గొప్పవి, కాబట్టి ఈ విధానమును కొనసాగించవలసినదిగా వారు ప్రోత్సహించబడిరి (4:9, 10).

ప్రేమ కలిగియుండిన ఈ సంఘమును మరి యెక్కువగా ప్రేమ కలగియుండవలసినదిగా మరలా మరలా వేడుకొనిరి. ఎందుకు అలా జరిగింది? ప్రేమ అనేది వారికి క్రైస్తవ్యములోని ముఖ్యమైన విషయం. ఇది వారికి ప్రాముఖ్యమైనదైతే అప్పుడు అది మనకు కూడ ప్రాముఖ్యమైనదైయుండును. మనము ప్రేమించు విధానమెట్లున్నది? ఈ నూతన క్రైస్తవులు మెచ్చుకొనినట్లుగా మనము మెచ్చుకొనబడ్డామా? మన సంఘములోని మరియు మన సమాజములోని ప్రజలకు మన ప్రేమను గూర్చి తెలియునా? ఈ యేసు శిష్యులువలే మనము కూడ ప్రేమ కలిగియున్నందుకు గుర్తింపును కలిగియున్నామా? మన ప్రేమనుబట్టి మనము క్రైస్తవులమని యితరులు చూడగలరా? (యోహాను 13:35).

ప్రేమించుటయందు మనమెట్లు అభివృద్ధి చెందగలము? యితరులు మరి యెక్కువగా ప్రేమ కలిగియుండునట్లు మనమెట్లు సహకరించగలము? యేసు యొక్క ప్రేమను అర్థము చేసుకొనుచూ ప్రతిబింబించుటవలెననే సహకరించగలము. యేసు తన శిష్యులను ఒకరినొకరు ప్రేమించుకొనవలసినదిగా కోరాడు, "నేను మిమ్మును ప్రేమించినట్టే ..." (యోహాను 13:34; 15:12). మొదట, మనము ఆయన ప్రేమ ఎటువంటిదో అర్థము చేసుకొనవలెను.

యేసుచే చూపబడినట్టు మనకు దేవుని ప్రేమను గూర్చి పాఠములు కావలెను మనకు యేసును అనుసరించుటపై, ఆయన యొక్క యథార్థమైన శిష్యులుగా ఉండుటపై మరియు ఆయన యొక్క అడుగుజాడలను అనుసరించుటపై పాఠములు కావలెను. మనకు ప్రేమపూరితమైన ఆలోచనలు, క్రియలు మరియు మాటలను గూర్చిన, అలాగే ప్రేమపూరితమైన ఈ క్రియల విలువలను గూర్చిన పాఠములు కావలెను. మనము క్రీస్తును పోలిన ప్రేమను సాధారణమైన విధానములో, ఒక వ్యక్తికి ఒకసారి, సాధనచేయుటకు ప్రారంభించవచ్చు. నూతన క్రైస్తవుల యెడల, ఈ ఉపదేశకుల క్రియలను అభ్యాసము చేయుటకు దేవునికొరకైన మన ప్రేమ మనలను ప్రేరేపించుటకై అనుమతించినట్టయితే, మనము ప్రేమపూర్వకముగా యితరుల యొక్క జీవితములు అభివృద్ధిచెంది వికసించులాగున వారికి సహకరించెదము. మన జీవితములలో యిది ఒక ప్రాముఖ్యమైన పని!

ప్రేమ పూర్వకముగా ఆలోచించువారిగా, ప్రార్థించేవారిగా, ప్రోత్సహించేవారిగా,

కృతజ్ఞత తెలుపువారిగా, లేఖ వ్రాయువారిగా, మరియు దర్శించేవారిగా ఉండుడి. మీరు ఒకవేళ వీటిలో దేనిలోను మంచిగా పనిచేయకుండినట్టయితే నేడే ప్రారంభించండి. సహోదరులవలే మీరు యిప్పటికే ఈ మంచి పనిని చేస్తున్నాను అని అనుకొన్నయెడల అని మీరు దీనిని చేయుటలో అభివృద్ధి పొందులాగున యింకను ఈ పాఠము మీకొరకే. యేసు ప్రేమించినట్టుగా ప్రేమించండి! యిది మీ జీవితమును, యితరుల జీవితమును ఎల్లప్పుడూ మంచికొరకై మార్చును!

## జీవించుటలో ఎదగండి (4:11)

థెస్సలొనీకయులోని క్రైస్తవులు తమ సొంత కార్యములను జరుపుకొనుటకు "ఆశగా" యుండవలెనని చెప్పబడిరి (4:11). వారు తమ స్వంతకార్యములతో మంచి పనిని చేయవలెనని దేవుడు కోరుకొనుచున్నాడు. ఈ సంఘమునకు వ్రాయబడిన రెండవ పత్రికలో, దేవుడు యితరుల పనిలో జోక్యము చేసుకొనుట యొక్క ప్రమాదమును గూర్చి బోధించెను. పని చేయుట చాలా ప్రాముఖ్యమైనదని ఈ వాక్యము నొక్కి చెప్పుచున్నది. యిది దేవునికెంతో ముఖ్యమైయున్నది, మరియు యిది వారికి కూడ ముఖ్యమైనదిగా ఉండవలెనని దేవుడు కోరుకొనుచున్నాడు.

కొన్నిసార్లు మనము దేవుడు కేవలము ప్రసంగించువారి మరియు బైబిల్ తరగతులు బోధించువారి పనులలో మాత్రమే ఆసక్తి కలిగియుంటాడని అనుకుంటాము. "మీ చేతులతో పనిచేయుట" ముఖ్యమైనదని థెస్సలొనీకయ సంఘమును – మనలను – తెలుసుకోవాలనుకొంటున్నాడు. సువార్త ప్రకటించుటవలె యిది కూడ దేవుని పని. మనము ఆయన విధానములో మన కార్యములను చేయుటకు మన శాయశక్తుల ప్రయత్నించాలని కోరుకొనుచున్నాడు. ఈ సహోరులు ఆ విధముగా పనిచేయుటకు దేవుని ఆజ్ఞను స్వీకరించిరి. అంతేకాక వీరు యితరులకు భారముగానుండకుండా రాత్రింపగలు పనిచేస్తూ (2:8, 9) – ఓపికతోను మరియు నెమ్మదిగా సువార్తను ప్రకటించుటకు కష్టమైన పనిని చేయుటకు సిద్ధపడిన ప్రజల యొక్క గొప్ప మాదిరిలను చూసిరి.

యిప్పుడు ఈ క్రైస్తవులను తమ సొంత కార్యములలో ఈ విధానమును లేదా పద్ధతిని అనుసరించవలసినదిగా కోరినారు. కొలస్సీలోని బానిసలు మరియు యజమానులవలె, దేవుడు మనందరికి యజమానియని, ఆయన యొక్క మార్గదర్శకత్వములో పని చేయుటవలన మన పనిని ఆయన పనిగా చేయునని గ్రహించవలసినవారైయున్నారు. "మీరేమిచేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్పూర్తిగా చేయుడి" అని కొలస్సీలోనున్న వారికి చెప్పబడింది (కొలొస్సయులకు 3:23). వారు ప్రపంచములోకెల్లా గొప్ప యజమానిని కలిగియుండిరి! ఆయన మనకును యజమానియే! ప్రభువు కొరకు పనిచేయండి!

మీరు ఆశగలిగియున్నారా? మీరు ఆశగలిగియుండాలని దేవుడు కోరుకొనుచున్నాడు. మీరు భక్తిహీనమైన వాటికొరకు ఆశకలిగియుండాలని లేదా మానవ లక్ష్యాలకొరకు మరియు ఘనత కొరకు ఆశగలిగియండాలని ఆయన కోరుకొనుటలేదు. దేవుని విధానములో ఆశకలిగియుండడమేమనగా, మనసొంత కార్యములలో మన యొక్క మేలైన ప్రయత్నముచేయుట. లోకములో ఆయనయే మేలైన యజమాని. ఆయన మన హద్దులను మరియు శక్తి సామర్థ్యములను ఎరుగును. ఆయన మనకొరకు ఎల్లప్పుడు మేలైనదే

కోరుకొనును. పని చేయుట మంచిదని మరియు దానిని చేయుటవలన అది మనకును యితరులకును ప్రయోజనం కలిగించునని ఆయనకు తెలుసును. దేవునికి మీ పనియెంతో ముఖ్యమైనది. అది యితరులు అభినందింపతగినది కాకపోయిన లేదా అనేకులకు తెలియకుండిన, నీవు నీ పనిలో ఆయన యొక్క మంచి ఉద్యోగిగా యుండుటకు దేవుడు నాకొరకు ప్రాణాళిక కలిగియున్నాడు.

దేవుడు మీ పనియందు ఆసక్తి కలిగియున్నాడు. ప్రపంచములోను, చివరికి క్రైస్తవుల మధ్య, కొన్ని పనులు మిగిలిన వాటికంటే చాలా ముఖ్యమైనవని మనము అభిప్రాయపడతాము. అందుచేతనే మనము తరచూ ప్రజల ఉద్దేశములను మరియు ప్రయత్నాలను మరచి వారి యొక్క ఉద్యోగములను బట్టి వారిని గౌరవించేటటువంటి ఉచ్చులో పడతాము. దేవుడు నేలను శుభ్రపరచువానికంటే డాక్టర్‌తోనే ఎక్కువ సంతోషించునని మనము భావిస్తుంటాము. అది నిజము కాదు. అనేకమైన డిగ్రీలను, మరియు సర్టిఫికెట్లను కలిగియున్నవాడికంటె దేవుని సంకల్పముపై దృష్టి సారించిన ఒకడు ఆయనకు మరియెక్కువగా ప్రియమైనవాడిగా, తనను సంతోషపెట్టువాడుగా ఉంటాడు. పౌలు ఈ లోక సంబంధమైన ఘనతను "పెంటగా" యెంచియున్నాడు (ఫిలిప్పీయులకు 3:4–8). నేను వైద్యులుగా ఉన్న ముగ్గురు బంధువులను కలిగియున్నాను. డాక్టర్ వృత్తి చాలా గొప్పది, పిల్లలను చేరదీయుట, లేదా నేలను శుభ్రపరచుట అనేవి దేవునికొరకు చేయబడినట్టయితే అవి కూడ గొప్పవే.

దేవునిని సంతోషపెట్టునదేమనగా, మనమాయనకొరకు పనిచేయుచున్నామని మనము గ్రహించుట, మరియు ఆయన సంకల్పము ప్రకారము మన పనిని చేయుట. ఒక తల్లి తన బిడ్డను ప్రేమపూర్వకమైన అక్కరతో పాలు యిచ్చినప్పుడు అది ప్రపంచములోకెల్లా గొప్పదైన పని! ఒక పిల్లవాడు తన తల్లిదండ్రులకు లోబడుట ద్వారా మరియు గదిని చక్కగా సర్దుకొనుట ద్వారా దేవుని సంకల్పమును చేయుటకు ప్రయత్నించినప్పుడు అది దేవుని యొక్క ఆశ! మీరు మంచిగా పని చేస్తారా; మీరు విశ్వానికి దేవుడైనవానికొరకు పని చేస్తున్నారు!

### బయటివారికి నచ్చజెప్పు (4:12)

మీ పనిలో దేవుని కొరకు నెమ్మదిగా పనిచేయుటవలనైన ప్రతిఫలమేమి? 4:12లో రెండు ప్రతిఫలములు జ్ఞాపకము చేయబడినవి: మీ చుట్టూ ఉన్న సంఘమునకు వెలుపల ఉన్నవారిపై ప్రభావము, మరియు మీ అవసరాలపై ప్రభావము.

వెలుపటివారు సంఘమును గూర్చి ఏమని ఆలోచించుచున్నారు? థెస్సలొనీకయాలో కొందరు సువార్త ప్రకటనను హింసాత్మకముగా వ్యతిరేకించిరి మరియు అట్టి సువార్తను అనుసరించువారిని వ్యతిరేకించిరి. అపొస్తలుల కార్యములు 17 సువార్తికులను మరియు సువార్తకు స్పందించినవారిని హింసించుటకును కొంతమంది యూదులు కలిగియున్న అత్యాసక్తిని గూర్చి వర్ణించుచున్నది. వెలుపటివారు ఎలా సంఘమునకు స్పందించెదరు? వారు దీనిని ప్రేమిస్తారా లేదా ద్వేషిస్తారా? అనేది వారి వ్యక్తిగత యిష్టమునకు చెందింది. అయితే మనము క్రైస్తవులముగా ఎలా మన తోటివారి దృష్టిలో వ్యవహరించుచున్నామన్నది మాత్రమే దేవుడు ఆలోచన చేయుచున్నాడు. శ్రమలు మరియు హింసల కాలములో కూడ థెస్సలొనీకయాలో ఉన్న క్రైస్తవులు మంచిగా వ్యవహరించుటయనేది చాలా ముఖ్యమైయున్నది. "అన్యజనులు మిమ్మును ఏ విషయములో దుర్మార్గులని దూషింతురో, ఆ విషయములో వారు

మీ సత్క్రియలను చూచి, వాటినిబట్టి దర్శన దినమున దేవుని మహిమపరచునట్లు, వారి మధ్యను మంచి ప్రవర్తనగలవారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను" అని చెదరిపోయిన క్రైస్తవులకు చెప్పబడింది (1 పేతురు 2:12).

క్రీస్తునకు వెలుపటివారితో సంబంధము కలిగియుండుటలో, కేవలము చెడును విసర్జించుటయే కాదుకానీ వారిని మన జీవితములోని మంచిని చూడనివ్వవలెను. "సమయము పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, సంఘమునకు వెలుపటి వారియెడల జ్ఞానము కలిగి నడుచుకొనుడి" (కొలొస్సయులకు 4:5). దేవుడు క్రైస్తవేతరులతో మన సహవాసమును వారికి తన మార్గమును చూపు ఒక చక్కని విలువైన అవకాశముగా చూచుచున్నాడు. అయితే వారు దీనికి ఎలా స్పందించారనేది వారికి చెందినది. వారి యొక్క స్పందనకు మనము బాధ్యులము కాము, కానీ మన జీవితములలో వారికి బోధించడానికి మనము అవకాశమును కలిగియున్నాము, వారు కూడ దేవుడు వారి జీవితములో దేనిని కావాలని కోరుకొనుచున్నాడో – నేర్చుకొనుటకు బలమైన అవకాశాన్ని కలిగియున్నారు, మనము వారికి దేవుని మాటలను క్రియల రూపములో చూడటానికి ఒకే ఒక్క మరియు మొదటి అవకాశాన్ని వారికి అందించవచ్చు!

క్రైస్తవులముగా మనము దేవునిని మరియు ఆయన యొక్క సందేశమును ఎరుగని వారి మధ్య దేవుని మార్గాన్ని అనుసరించినప్పుడు, వెలుపటివారు మన క్రియలకు గల కారణములను గూర్చి ఆశ్చర్యపోదురు. మేము దేవుడు ఆశించినది – చేయడానికి ప్రయత్నించుచున్నామని చెప్పడానికి ఇదొక మంచి అవకాశము. "నేను యిలాగే పెరిగాను"; "నా తల్లి నన్ను యిలాగే పెంచింది"; "నేను అదే సరియైనదనుకుంటున్నాను" అని చెప్పునట్లుగా వచ్చు శోధనను మనము తప్పక నిరోధించాలి. కొన్నిసార్లు ఈ రకమైన మాటలు సరియైనవైనప్పటికిని, అవి దేవునిని మహిమ పరచవు. దానికి బదులు, అవి మనపై దృష్టిని కేంద్రీకరింపజేస్తాయి. మనము ఏది చేసినను దానికి కారణము, దేవుడు వాటిని కోరుకొనుటయై యుండవలెను. దేవునికి మహిమను మరియు గుర్తింపును తెచ్చిపెట్టేటటువంటి సమాధానమును యిచ్చుట మనకు మేలైనది. బహుశ మనము ఈ విధముగా చెప్పవచ్చు, "అదే దేవుడు కోరుకొనేది"; "పనిచేయుటకైన మంచి మార్గమదియే అని దేవుని వాక్యము చెప్పుచున్నది"; లేదా "ఈ రకమైన జీవితం విధానము అనేకమైన మేలులు తెచ్చునని దేవునికి తెలుసును."

12వ వచనములో మనము మంచిగా పనిచేయుటకు యివ్వబడిన రెండవ కారణమేమనగా, మనం మంచిగా పనిచేయుటవలన మనం అవసరములో ఉండము. దేవుడు మనలను చేయమని కోరుకున్న ప్రతిదానిలోను ప్రయోజనము ఉండును. పనిచేయుట కేవలము వెలుపటివారిపై మంచి ప్రభావమును చూపుటయేకాక, అది మన దైనందిక అవసరాలను కూడ తీర్చును. ఎఫెసీలో ఉన్న క్రైస్తవులకు యిలా చెప్పారు, "దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగు నిమిత్తము తన చేతులతో మంచి పనిచేయుచు కష్టపడవలెను" (ఎఫెసీయులకు 4:28). మన సొంత అవసరాలు తీర్చుకొనుటకు మరియు యిరులతో పంచుకొనుటకు పనిచేయుట ప్రతి క్రైస్తవుని జీవితములోని భాగము కావలెను.

ఈ రోజులలో, చాలా ప్రభుత్వములు పేదవారి సంక్షేమము కొరకు అనేక కార్యక్రమాలను కలిగియున్నాయి. ఈ కార్యక్రమాలు అనేకులకు సహకరించాయి, కాని మనకొరకు మరియు యితరులకు సహకరించులాగున మనము పనిచేసుకొంటునప్పుడు యిటువంటి

ప్రయోజనాల యొక్క అవకాశములను తీసుకొనుట భక్తిహీనతయగును. క్రైస్తవుల మధ్య పనిచేయాలనే కోరికను మనం ఎలా అభివృద్ధిచేసుకోగలం? మన పిల్లలకు వారు సహాయము చేయగలిగినప్పుడు, సహాయముచేయునట్లుగా వారిని ప్రోత్సహిస్తూ, వారు నెరవేర్చగలిగే బాధ్యతలను వారికి అప్పుజెప్పుచూ, పెద్దలవద్దకు వెళ్ళినప్పుడు వారి బాధ్యతను వారికి బోధిస్తూ వారి మంచి మాదిరిలుగా ప్రోత్సహిస్తూ మన పిల్లలతోనే క్రైస్తవులు పనిచేయాలనే ఆశను అభివృద్ధిచేయవచ్చు. ఏదైన చేయుటకు వారు బలవంతపెట్టబడి లేదా వారు దానితో కొనసాగలేకపోవుటకు బదులు పనిని దేవుడిచ్చినదిగా, దేవుడు ఆశించినదిగా, మరియు వారికి, యితరులకు ప్రయోజనకరమైనదిగా చూచునట్లు మనము వారికి సహకరించవచ్చు.

పనిచేయుటకు ప్రయత్నించక మరియు కుటుంబమును లక్ష్యచేయని సోదరులైన క్రైస్తవులు దేవుని స్వభావముపై అపకీర్తి తెచ్చువారు. దీనికి భిన్నంగా పనిచేయుచున్న క్రైస్తవులు, వారి యొక్కయు మరియు యితరుల యొక్కయు అవసరాలను లక్షపెట్టువారు, మన చుట్టూ ఉన్న ప్రపంచముపై ఒక గొప్ప ప్రభావమును కలిగించువారు, అటువంటి ప్రవర్తనను సాధనం చేస్తూ, మన సొంత కుటుంబాలను మరియు అవసరములో ఉన్న యితరుల యెడల అక్కర కలిగియుంటూ, దాని ద్వారా సమాజమునకు ఒక గొప్ప ప్రయోజనముగా యుండుట ద్వారా ఆయన ప్రజలు ఎలాంటి వారైయున్నారో మనము ప్రపంచానికి ప్రదర్శించెదము మరియు రుజువు చేసెదము. మనము దేవుని లోకములో అనేకుల ప్రయోజనము కొరకు దేవుని పనివారముగా ఉండవచ్చు.

## ముగింపు

ఆసక్తితో ప్రేమించుటయందు యింకను మరి యెక్కువగా "అభివృద్ధి" చెందుటను గూర్చిన ఈ వచనములలో యివ్వబడిన మార్గదర్శకత్వనుండి మనమందరము ప్రయోజనమును పొందవచ్చు. ప్రేమద్వారా మనము మన సహోదరులకు సాధ్యమైనంత మంచి ప్రోత్సాహముగా ఉండగలము. సమాధానముతో పనిచేయుటవలన, మనము మన అవసరాలను తీర్చుకొనవచ్చు మరియు దేవుని కుటుంబమునకు వెలపలయున్న వారిపై సాధ్యమైనంత మంచి ప్రాబల్యమును ఉపయోగించవచ్చు.

మీ జీవితములో ఈ రకమైన గుణములను అభివృద్ధి చేసుకొనుటలో ఆలోచనను మరియు ప్రణాళికను కలిగియుండండి. మనమందరము దీనిని చేసినట్టయితే ప్రతి ఫలమేమనగా, బలమైన సంఘాలు, దేవుని ప్రజలు కాని వారి మధ్య సంఘమునకు మంచి ఆరోగ్యకరమైన గుర్తింపు, మరియు అవసరములో ఉన్నవారికి సహకరించే సామర్థ్యము. ప్రేమించుటయందు మరియు జీవించుటయందు అభివృద్ధి చెందుట ద్వారా అవసరములో ఉన్నవారికి సహకరించుటకు గల ఆసక్తి ద్వారా మరియు మంచి పేరుప్రతిష్ఠల ద్వారా మీరు బలమైన సంఘమును నిర్మించుటకు మీ వంతు సహాయమును చేయవచ్చు.